**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04-05-2018.**

# ట్రాఫిక్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో వాహనాల తనికీలు

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో ది.04.05.2018వ తేది ఉదయం 09.00 నుండి 01.00 వరకు విజయవాడ నగరంలోని 17 ముఖ్య కూడళ్ళనందు విజయవాడ ట్రాఫిక్ పోలీసు అధికారులు వాహనాల తనికీలు నిర్వహించడం జరిగింది.

ఈ వాహనాల తనికీల సందర్భంగా విజయవాడ నగరంలోని ట్రాఫిక్ పోలీస్ వారు వివిద ప్రాంతాలైన 1) సీతమ్మవారి పాదాలు, 2) కుమ్మరిపాలెం సెంటర్, 3) గద్ద బొమ్మ సెంటర్, 4) రేడియే స్టేషన్, 5) విజయకృష్ణ సూపర్ మార్కెట్, 6) ఆర్.జి. వీధి, 7) కనకదుర్గా వారధి, 8) చిన్నవంతెన సెంటర్, 9) స్వర్ణా ప్యాలెస్ సెంటర్, 10) పైపుల రోడ్డు, 11) చుట్టుగుంట సెంటర్, 12) ఎఫ్.సి.ఐ గూడౌన్, 13) ఎన్.టి.ఆర్ సర్కిల్, 14) బెంజ్ సర్కిల్, 15) కృష్ణా నగర్ సెంటర్, 16) వెటర్నరీ జంక్షన్, 17) రమేష్ హాస్పటల్ సెంటర్‌ల వద్ద ఉదయం 09.00 నుండి 01.00 గంటల వరకు ట్రాఫిక్ సిబ్బందితో హెల్మట్ డ్రైవ్ మరియు రికార్డుల తనికీలను నిర్వహించగా, ఈ వాహనాల తనికీలలో హెల్మట్ లేని వాహనదారులను మరియు రికార్డు సరిగాలేని వాహనదారులను ఆపి తనికీలను నిర్వహించడం జరిగింది. ఈ ముఖ్యమైన కూడళ్ళలో ఏ.సి.పిలు, ఇన్‌స్పెక్టర్స్, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్రమంలో హెల్మట్ లేకుండ నడుపుతున్న వాహనాలను మరియు రికార్డు లేకుండా నడుపుతున్న వాహనాలను ఆపి తనికీలు చేయగా, హెల్మట్ కేసులు-588, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులు-142, మొత్తం-730 యమ్.వి యాక్ట్ క్రింద వారికి చలానాలను విధించడం జరిగింది.

ఈ సందర్భంగా వాహనదారులకు తెలియ జేయునది ఏమనగా ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మట్ ధరించాలని, ధరించుట వలన తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవచ్చునని, కావున తప్పని సరిగా హెల్మట్ ధరించమని తెలియజేస్తు హెల్మట్ ధరించని వాహన దారులకు జరిమానా విదించడంతో పాటు వారి వాహనాలను సిజ్‌చేయడం జరుగుతుందని తెలపడమైనది. మరియు వాహనాలను నడుపు ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌ను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబందిచిన రికార్డును తప్పక కలిగి ఉండాలని తెలియజేయడమైనది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయని, ఈ వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహానాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాద రావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీ కృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --